తేదీ 05-09-18

పత్రికా ప్రకటన

పారిశ్రామికాభివృద్ధిలో టీఎస్-ఐఐసీ కీలకపాత్ర

ప్రభుత్వ లక్ష్య సాధనలో యంత్రాంగం పనితీరు భేష్

మెగా పారిశ్రామిక ప్రాజెక్టుల పూర్తయ్యేలా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

- టీఎస్-ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు

- టీఎస్-ఐఐసీ ప్రధాన కార్యాలయంలో రూ.60 లక్షలతో ఆధునీకరించిన ప్రాజెక్టులు-ప్రణాళిక విభాగం కొత్త హాల్‌ను ప్రారంభించిన బాలమల్లు, ఎండీ నర్సింహారెడ్డి

( హైదరాబాద్ - సెప్టెంబర్ 05 )

తెలంగాణ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో టీఎస్-ఐఐసీ కీలకపాత్ర పోషిస్తోందని ఆ సంస్థ చైర్మన్ గ్యాదరి బాలమల్లు పేర్కొన్నారు. మెగా పారిశ్రామిక ప్రాజెక్టులను, కొత్త పారిశ్రామికవాడలను త్వరితగతిన పూర్తిచేసేందుకు టీఎస్-ఐఐసీ యంత్రాంగానికి మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. బషీర్‌బాగ్ పరిశ్రమ భవన్‌లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ ప్రధాన కార్యాలయంలో రూ.60 లక్షలతో ఆధునీకరించిన ప్రాజెక్టులు-ప్రణాళిక విభాగం హాల్‌ను బుధవారం టీఎస్-ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు ప్రారంభించారు. అనంతరం సంస్థ ఎండీ ఈవీ నర్సింహారెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్-ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు మాట్లాడుతూ.. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనలో

టీఎస్-ఐఐసీ ముందంజలో ఉందన్నారు. కొత్త పరిశ్రమలకు భూముల సేకరణ, టీఎస్-ఐపాస్ ద్వారా అనుమతులు పొందిన పారిశ్రామికవేత్తలకు భూముల కేటాయింపు, పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవాడల ఏర్పాటు, రోడ్లు, నీరు, విద్యుత్, ఇతరత్రా మౌలిక సదుపాయాలను టీఎస్-ఐఐసీ ద్వారా కల్పించడం జరుగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ అమల్లోకి తెచ్చిన విప్లవాత్మకమైన టీఎస్-ఐపాస్ ద్వారా, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ నిర్విరామ క్రిషి ఫలితంగా నాలుగున్నరేళ్లలో 7,697 పరిశ్రమల ఏర్పాటై రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులు తరలివచ్చాయని బాలమల్లు వెల్లడించారు. పెట్టుబడుల ఆకర్షణలో జాతీయ సగటు వ్రద్ధి రేటు 20.8 శాతం ఉండగా, తెలంగాణ వ్రద్ధిరేటు 79 శాతం ఉందని, గత మూడేళ్లలోనే 68 శాతం పెట్టుబడులు పెరిగాయన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ పారిశ్రామిక విధానం, మెరుగైన మౌలిక సౌకర్యాలు, శాంతిభద్రతలు అందుబాటులో ఉన్నందునే తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలు పోటీపడుతున్నారని చెప్పారు. మంత్రి కేటీఆర్ దేశ,విదేశాలు తిరిగి అక్కడి పారిశ్రామికవేత్తలను, కంపెనీలతో చర్చించి తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఒప్పించినందువల్లే ఆమెజాన్, గుగూల్, ఐకియా, ఫ్లిప్ కార్డు, ఫేస్‌బుక్, తదితర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా తమ ప్రాంతీయ కార్యాలయాల ఏర్పాటుకు ముందుకువచ్చాయన్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రమైనా.. పారిశ్రామికాభివ్రద్ధిలో దేశంలో నెంబర్ వన్‌గా దూసుకుపోవడానికి, సులభతర వాణిజ్యం(ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ర్యాకింగ్‌లో దేశంలో అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో చేపట్టిన మెగా ప్రాజెక్టులైన 1900 ఎకరాలలో ముచ్చర్ల ఫార్మాసిటీ, 1100 ఎకరాలలో వరంగల్ కాకతీయ మెగా టెక్‌స్టైల్ పార్కు, , 12 వేల ఎకరాలలో జహీరాబాద్ నిమ్జ్, సుల్తాన్‌పూర్ మెడికల్

డిపైజ్ పార్కు, దండు మల్కాపూర్లో 400 ఎకరాల్లో సూక్ష్మ,మధ్య,చిన్నతరహా (ఎంఎస్ ఎంఈ) గ్రీస్ ఇండస్ట్రియల్ పార్కు, టీ-హబ్-2, ఇమేజ్ టవర్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ నగరాల్లో ఐటీ టవర్లు, ఇంక్యూబేటర్ సెంటర్లు, కొత్తగా ఐటీ పార్కులు, మెగా ఫుడ్ పార్కులు, సిద్దిపేట జిల్లాలో 300 ఎకరాలలో ఆగ్రో బేస్డ్, ఫుడ్ పార్కులు, పర్నీచర్ పార్కులు, నర్మెటలో 120 ఎకరాలలో జపాస్ దేశానికి ఎగ్ ప్రాసెస్ పరిశ్రమ, మందపల్లి, ముంద్రాయిలో ఇండస్ట్రియల్ క్లస్టర్లు, సిద్ధిపేటలో 100 ఎకరాల్లో పర్నీచర్ పార్కు, బెజ్జంకిలో గ్రానైట్ పార్కు, గజ్వేల్ సీడ్ పార్కు, వేల్పూరులో స్పైస్ పార్కు, శివనగర్లో ఎల్ ఈడీ పార్కు, వరంగల్, కరీంనగర్, స్టేషస్ ఘసపూర్, కరీనంగర్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఆర్మూరులో లెదర్ పార్కులు, మహేశ్వరం, రావిరాలలో ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల, బుద్వేల్లో ఐటీ పార్కు, ఆటోమోబైల్ క్లస్టర్ల ఏర్పాటుకు టీఎస్-ఐఐసీ యంత్రాంగం వేగంగా చర్యలు తీసుకుంటోందని సమర్థవంతంగా పనిచేస్తోందని ప్రశంసించారు. తెలంగాణ పారిశ్రామిక ప్రగతిలో ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగూనంగా పనిచేస్తూ నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా టీఎస్-ఐఐసీలోని అన్ని విభాగాలు ఉత్తమ ఫలితాలు సాధించేలా మెరుగైన సౌకర్యాలను కల్పిస్తామని సంస్థ చైర్మస్ గ్యాదరి బాలమల్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీఎస్-ఐఐసీ ఎండీ నర్సింహారెడ్డి, సీఈవో మధుసూదస్, చీఫ్ ఇంజనీర్ శ్యాంసుందర్, భూ సేకరణ డిప్యూటీ కలెక్టర్ శివకుమార్, సీజీఎం గీతాంజలి, జనరల్ మేనేజర్లు కళావతి, పీవీ రావు, ప్రభాకర్, సీతారాం, వివిధ విభాగాల ఏజీఎంలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

---------------------------------------------------------------

పీఆర్వో టూ టీఎస్-ఐఐసీ చైర్మస్